

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 19 జూన్ 2025 పేజీలు 8


## ప్రభుత్వానిది ప్రజా పాలన...
# అధికారులది నిర్లక్ష్యపూ ఆలనా ?

- పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయమా..! మజాకా..?
- సిబ్బంది ఇష్టారాజ్యం.. ఫోన్లోనే సెలవు చీటీలు...
- మధ్యాహ్నం అయినా సిఎల్ వేయని ఇంచార్జ్ ఎంపీడీవో...!
- రిజిస్టర్ చూపమని కోరడంతో... సీ ఎల్ వేసిన ఎంపీడీవో..
- ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయనీ అధికారులపై చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా పాలన పేరుతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అష్ట కష్టాలు పడుతుంటే.. నెలనెలా లక్షల కొద్ది జీతాలు తీసుకుంటున్న పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే అధికారులు మాత్రం తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారు..? మండల పరిషత్ ఎంపీడీవో గా పని చేసిన సద్గుణ వారి ఇంట్లో పెళ్లి కోసం 29 రోజులు సెలవుల్లో ఉండి ఇటీవల మహబూబ్నగర్ జిల్లాకు బదిలీ అయింది. వనపర్తి జిల్లా పరిషత్ అధికారులు పెద్దమందడి ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్గా పనిచేస్తున్న మోహన్ రాజు కు ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు అప్పగించారు. ఇది ఇలా ఉంటే కార్యాలయంలో సీనియర్ సహాయం సహాయకుడిగా పనిచేస్తున్న ఒక ఉద్యోగి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో విధులకు హాజరు కాలేదు. సంబంధిత అధికారితో పని కోసం వచ్చిన మండల పరిధి లోని ఆయా గ్రామాల ప్రజలు





2లో

## ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి ఉపాధి హామీ పనులు, ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణం, ఇందిరమ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా తదితర పనులపై అధికారుల తో సమీక్షించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించాల న్నారు. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన టార్గెట్ లను పూర్తి చేసేలా ఏ పీ ఎం లు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపీడీవోలు నిరంతరం పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని, వంటకు పామాయిల్ వినియోగించకుండా చూడాలని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ ద్వారానే మధ్యాహ్న భోజనం పండేలా ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత (చేతులు శుభ్రంగా కడగటం) పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో జెడ్పి సీఈవో శైలేష్ కుమార్,డి. ఎస్.పి. లింగయ్య, డిఆర్డిఓ మొగులప్ప, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రం లో రైతు సదస్సు లో పాల్గొన్న అనంతరం సమీపం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు.మధ్యాహ్న భోజనం చేశారా? ఈరోజు ఏమి పెట్టారు? గుడ్డు పెట్టారా? భోజనం ఎలా ఉంది అని కలెక్టర్ విద్యార్థులను అడిగారు. భోజనం బాగుంది గుడ్డు కూడా పెట్టారు అని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. పుస్తకాలు వచ్చాయా అని విద్యార్థులను అడిగారు వచ్చాయి మేడం అని విద్యార్థులు చెప్పారు. పాఠ్య పుస్తకాలు తీసుకురమ్మని చెప్పి 4వ తరగతి విద్యార్థినిలచే తెలుగు,ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించి పఠనా నైపుణ్యాలు పరీక్షించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే మూడు వారాల పాటు సంసిద్ధతలో బాగంగా విద్యార్థులకు చదవడం,రాయడం ,ప్రాథమిక గణిత భావనలు బోధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి లో ఉన్న నైపుణ్యాలు వెలికి తీయాలని అన్నారు. ప్రైమరీ తరగతి నుండి విద్యార్థులు బాగా చదివేలా శ్రద్ధ వహించాలని అన్నారు. యూనిఫాంలు వచ్చాయా అని అడిగారు.ఈ రోజు యూనిఫాం చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లు,రెవెన్యూ అధికారులు,మండల అధికారులు పాల్గొన్నారు.

## సమాజం మార్పు చెందాలంటే చదువుతోనే సాధ్యం

- ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలు
- ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ప్రభుత్వ మహిళ కళాశాల లోని పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం హాజరైన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్డి ప్రభుత్వం జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ మరియు ప్రభుత్వం బాలికల కళాశాల నందు పాఠ్యపుస్తకాల పంపిణీ. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి కళాశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల %ఁ% ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే తప్పకుండా నా వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవలే వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు 900 పైగా ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేయడం జరిగింది. ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో 991 మార్కులు సాధించిన విద్యార్థిని సంధ్య ను ఎమ్మెల్యే చేతుల మీదుగా శాలువా కప్పు ఘనంగా సత్కరించారు. 991 మార్కులు సాధించిన విద్యార్థికి ఎమ్మెల్యే సమక్షంలో మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు జీ వేణుగోపాల్ ఆ విద్యార్థికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రోత్సాహకం అందజేశారు. అదేవిధం గా భవిష్యత్తులో కూడా ఆ విద్యార్థి ఉన్నత చదువులకు అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ నూతన సంవత్సరం విద్యార్థులకు స్వాగతం తెలిపారు.



మిగతా 2లో

## అధికారులది నిర్లక్ష్యపూ ఆలనా ?

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సిబ్బందికి తెలిపారు. ఇదే విషయమై ఇన్చార్జ్ ఎంపీడీవో మోహన్ రాజు ను సీనియర్ నాయకుడు విధులకు హాజరు కాలేదా అని ప్రశ్నించడంతో ఈరోజు సెలవులో ఉన్నాడు అని బదులిచ్చాడు.. సెలవు చీటీ చూపమని కోరడంతో ఫోన్లో సెలవు ఇవ్వమని అభ్యర్థించినట్లు చెప్పాడు. మరి రిజిస్టర్లో (సెలవు) సిఎల్ వేశారా..? అని ప్రశ్నించగా వెంటనే ఇంచార్జ్ ఎంపీడీవో సిబ్బంది రిజిస్టర్ తీసి ఆదరాబాదగా ఆయన పేరు ఉన్న కాలం దగ్గర సిఎల్ వేయడం కోసమెరుపు.. ఇలా ఎవరైనా ఆరా తీస్తే సీఎల్ వేసినట్టు లేదంటే మరుసటి రోజు సంబంధిత అధికారి మండల పరిషత్ కార్యాలయంలో విధులకు హాజరైనట్లుగా సంతకాలు చేయడం జరుగుతుందని తెలుస్తుంది. ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయని అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి అధికారి సేవలు అందించాలి లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు ఓడ్చి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైన చర్య కాదని పద్ధతి మార్చుకొని సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఎల్ఓసి మంజూరుతో పేదలకు కార్పొరేట్ వైద్యం - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎల్ఓసి మంజూరుతో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి పేర్కొన్నారు వనపర్తి నియోజక వర్గం లోని పలువురు ఆరోగ్య బాధితులకు ఎల్ఓసిలు అందజేశారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వలన సరైన వైద్యం చేయించు కోలేకపోతున్నామని తమకు ప్రభుత్వపరమైన ఎల్వోసి ని మంజూరు చేయించి తమ వైద్యానికి సహకరించాలని బాధితులు ఎమ్మెల్యేను కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వారికి ప్రభుత్వం తరఫున ఎల్ఓసిలను మంజూరు చేయించారు మంజూరైన ఎల్వోసిలను బుధవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు 1. వనపర్తి పట్టణం 5వ వార్డ్ ఒప్పతాండకు చెందిన నిఖిలకు రూ.2లక్షల 50వేల విలువగల ఎల్ఓసిని అందజేశారు. 2. పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన రాచూరి బాల కృష్ణకు 2లక్షల 50 వేల విలువగల ఎల్ ఓ సి అందజేశారు 3 ఖిల్లా ఘనపురం తండాకు చెందిన ఇస్లావత్ లాలి కి 75 వేల రూపాయల విలువగలని అందజేశారు ల్ఓసిలను అందుకున్న బాధితులు తమకు తమ వైద్యానికి పూర్తిస్థాయిలో సహకరించిన ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులను ఓదార్చిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** రాజోలి మండలం ధన్వాడలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళ ్న చేసి జైలుకి వెళ్లినా రైతులు బుధవారం మహబూబ్ నగర్ జిల్లా జైలు నుంచి విడుదల అయ్యారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జైలు వద్ద వారిని కలిసి మాట్లాడారు. తుమ్మిళ్ల ప్రాజెక్ట్ ద్వారా వేలాది ఎకరాలకు నీరు అందించాం. వేరే ప్రాంతం వాళ్ళు అలంపూర్, గద్వాల్ కి వలస వచ్చే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసాము అని ఆయన తెలిపారు. ఇప్పుడిప్పుడే పచ్చబడుతున్న పొలాల్లో పరిశ్రమ సరికాదు. కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చబడిన పొలాల్లో మళ్ళీ పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేయడం సమంజసం కాదు అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రైతులకు బేడీలు వేసి తీసుకుపోవడం మంచి పద్ధతి కాదు. కేసు ల పేరుతో అరాచకం చేస్తే సహించం. పొలాల వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటున్న రైతులను పట్టుకొచ్చి కేసులు పెట్టారు. తప్పుడు కేసులను నమోదు చేసారు. పంటలు పండించే చోట పరిశ్రమలు వద్దు. వెంటనే రద్దు చేయాలి.. రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలి. మాజీ మంత్రి వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కోరమోని నర్సింహులు, పట్టణ అధ్యక్షులు శివరాజ్, నాయకులు నవకాంత్, పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్ హౌస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మోర్ సూపర్ మార్కెట్ ప్రక్కన నూతన డ్రై ఫ్రూట్స్ హౌస్ షాప్ ప్రారంభోత్సవం సంద ర్భంగా సందర్శించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యా డ్రై ఫ్రూట్ షాప్ ఓనర్ ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజం మార్పు చెందాలంటే చదువుతోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నూతనంగా అపాయింట్ అయిన లెక్చరర్స్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం చేశారు. కాలేజీ ఆవరణం లోని డయాస్ షెడ్డు నిర్మాణానికి కు సహకరించిన కేవీఎస్ బ్యాంక్ మేనేజర్ కి ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ. గద్వాల ప్రాంతంలో ఎంఎఎల్‌డిలో డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో చదువుకున్నట్టు వారు ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నతస్థాయి ఐఏఎస్, ఐపీఎస్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఉన్నతస్థానాలలో ఉన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రైవేట్ కళాశాలలో దీటుగా ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నేను కూడా ఇదే కళాశాలలో చదువుకోవడం జరిగింది. ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ కళాశాల పాఠశాలలో నుండి చదువుకొని అత్యున్నత స్థాయికి వివిధ రంగాలలో అభివృద్ధి చెందడం జరుగుతుంది. ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే సమయంలో యువత యువతీ, విద్యార్థినిలు మంచిగా చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగడానికి అవకాశం ఉంటుంది. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కార్పొరేటర్ కళాశాలకు దీటుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి గద్వాల ప్రాంతానికి మీ కళాశాలకు మీ తల్లిదండ్రులకు మీ గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కళాశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నోడల్ ఆఫీసర్ హృదయ రాజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల %ఉ% మహిళ కళాశాల ప్రిన్సిపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్,ఆలయం కమిటీ మాజీ చైర్మన్ సతీష్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, సాయి శ్యామ్ రెడ్డి, శ్రీనివాసులు ముదిరాజ్, పూడూరు కృష్ణ,షుకర్ బంగి సుదర్శన్, నాయకులు గోవిందు, కురుమన్న, గంట రమేష్, ధర్మ నాయుడు, నర్సింహులు, నాగేంద్ర యాదవ్, బాలాజీ,వీరేష్, ఎం.కె ప్రవీణ్, లెక్చరర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అజితా రెడ్డికి ఘనసన్మానం







**పాలమూరు మేజర్ న్యూస్:** ఏనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏ అజితా రెడ్డిని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డితో పాటు, పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలు శాలువాలు కానుకలతో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్లో అజిత రెడ్డి పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ శాసనసభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డి, డీఈఓ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.ప్రేమ, ఆప్యాయత కలిగిన అజితా రెడ్డి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా 37 ఏళ్ల సుదీర్ఘ అనుభవంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. సోషల్ టీచర్ స్ఫూర్తితోనే ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థికి అన్ని విధాల విజ్ఞానాన్ని పెంపొందించే అవకాశం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకునేందుకు తోడ్పడేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. ఈ సందర్భంగా పెనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కళారూపాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో స్థిరపడ్డ భారతీయ విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థులు అజిత రెడ్డి కి పుష్ప గుచ్చాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వక్తలు, బంధుమిత్రులు విద్యారంగంలో ఆమె అందించిన సేవలను కొనియాడారు.

## అవార్డులు అందుకున్న టెన్త్ క్లాస్ విద్యార్థులు



**నర్వ మేజర్ న్యూస్:** నారాయణపేట పి ఆర్ టి యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా ప్ు ర స్కా రా ల ప్రధానోత్సవ కార్యక్రమంలో నర్వ మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వ విద్యార్థులు టి. ప్రవళిక, కే. శివలీల, మైత్రి, తేజస్విని లు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. పదో తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు పిఆర్టియు ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు హాజరై విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇట్టి పురస్కారాలు వారితోపాటు మిగతా విద్యార్థులకు కూడా ఎంతో స్ఫూర్తినిచ్చి చదువులో ముందుండేలా ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నర్వ మండల పి. ఆర్. టి. యు అధ్యక్షులు సూరం వెంకటేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, సదన్ రావ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్వ నుండి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ ,గణిత ఉపాధ్యాయులు మల్లేష్ పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం తాసిల్దార్ నరేందర్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో భూభారతి రెవిన్యూ సదస్సులో భాగంగా భూ సమస్యల కోసం రైతులు దరఖాస్తులను తాసిల్దారుకి అందించడం జరిగింది. భూభారతి చట్టం అమలులో భాగంగా పాస్ బుక్కులో సవరణ తదితర సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. ధరూర్ మండల కేంద్రంలో మొత్తం 10 దరఖాస్తులు వచ్చినట్టు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అలివేలు మంగమ్మ సీనియర్ అసిస్టెంట్ తిరుమలేష్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గట్ల ఖానాపురంలో మద్యం మత్తులో మహిళపై అత్యాచారం .. ఆపైహత్య



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** గట్లఖానాపురం గ్రామంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో మహిళపై అత్యంత పాషావికంగా అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే గట్ల ఖానపురం గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి రేణుక 41 మహిళ భర్త లక్ష్మయ్య గత కొన్ని రోజుల క్రితం చనిపోవడంతో గ్రామంలోనే కూలిపని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది ఈ క్రమంలో మంగళవారం గ్రామానికి చెందిన చాకలి కురుమూర్తి అనే వ్యక్తి రేణుక ఇంటికి వచ్చి ఆమెను బయటికి తీసుకెళ్లాడు గ్రామంలోని నిర్మానుష ప్రదేశమైన మంగలి భాస్కర్ ఇంటికి తీసుకెళ్లి ఆమెతో బలవంతంగా మద్యం తాగించడంతోపాటు కురుమూర్తి కూడా మద్యం సేవించి అత్యాచారానికి పాల్పడ్డాడు ఈక్రమంలో ఆమెతో మాటమాట పెరిగి రేణుకను బలంగా గోడకు బాధడంతో తలకు బలమైన గాయమై అక్కడి కక్కడే మృతి చెందింది. బుధవారం ఉదయం అయినా రేణుక ఇంటికి రాకపోవడంతో మృతురాలు కుమార్తె వెన్నెల గ్రామంలో విచారించి మంగలి భాస్కర్ ఇంట్లో శవమై రక్తపు మడుగులో మృతదేహం కనిపించింది ఈ సంఘటనను పెద్దమందడి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ శివకుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సాకలి కురుమూర్తి ని అనుమానిస్తూ అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మృతురాలు పెద్దకుమార్తె వెన్నెల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు పెద్దమందడి ఎస్ చ్ ఓ శివకుమార్ తెలిపారు.

## డిగ్రీ కళాశాల ఆవరణంలో యోగ డే ఉత్సవాలు - ఫ్లై వాక్ అసోసియేషన్ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి

**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** ఈ నెల 21వ తేదీన జడ్చర్ల డిగ్రీ కళాశాల ఆవరణంలో గల మినీ స్టేడియంలో యోగా డే ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఫ్లై వాక్ అసోసియేషన్ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది మానవ శరీరానికి ఏ రోగం లేకుండా చేసే ఆయుర్వేద మందులంటిదని అన్నారు. ప్రతి రోజు ఒక అరగంట సేపు యోగా చేయడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉదయం 5.30 నిమిషాలకు జడ్చర్ల మినీ స్టేడియం లో నిర్వహించే యోగా డే లో పాల్గొని ఆసనాలు వేయాలని కోరారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశురాం



**గద్వాలటౌన్ మేజర్ న్యూస్:** దళిత, గిరిజన పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఏటా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని బెస్ట్ అవైలబుల్ పాఠశాల బకాయిలను త్వరగా చెల్లించాలని గద్వాల ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశురాం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ (2023-24, 2024-25) ఆయా పాఠశాలలకు ఫీజు కింద రూ.154 కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని పెండింగ్ లో ఉన్న బకాయిలను త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండలం అధ్యక్షుడు బలిగేరి ఏసన్న మాదిగ, జిల్లా నాయకులు వినోద్ మాదిగ, బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మాజీ కౌన్సిలర్ షేక్ ఎజాస్, లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా అర్హులందరికీ అందిస్తామని ఆనంద్ కుమార్ తెలిపారు, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు, 17వ వార్డులోని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా కృషి చేస్తానని మాజీ కౌన్సిలర్ షేక్ ఎజాస్ కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు, వార్డులోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, మాజీ వార్డు కౌన్సిలర్లు బాలు నాయక్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేష్మ బేగం, రెహానా, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ముందంజ : మాజీ కౌన్సిలర్ బి పరశురాం



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ముందంజలో ఉందని మాజీ కౌన్సిలర్ బి పరశురాం అన్నారు. వనపర్తి జిల్లా నాలో వార్డు నర్సింగాయ పల్లి గ్రామం కు చెందిన గగనం శేఖర్ రైతు ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య గోదావరి కి రైతు బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బి పరశురాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రైతు బీమా, రైతులకు బోనస్సు, రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని, చెప్పారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్ , ఎస్ఎల్ఎన్ రమేష్, బొంబాయి మన్యంకొండ కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జీవన మూర్తి స్మార కార్థం ప్రతిభా స్కాలర్షిప్స్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** జ్ఞాన వికాస భారతి 28వ వార్షికోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో అంతారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదుచున్న విద్యార్థులకు డాక్టర్ జీవన మూర్తి స్మార కార్థం ప్రతిభా స్కాలర్షిప్స్ అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన వికాసభారతి సంస్కృతిక విభాగం అధ్యక్షులు కాటమోని సంజీవ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా విద్యార్థులకు మంచి మార్కులే కాకుండా మంచి నడవడిక అలవడుతుందని అన్నారు. డాక్టర్ జీవన మూర్తి స్మార కార్థం వారి కుమారులు అమరేందర్ ధర్మేందర్ ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు 23 మరియు 24 సంవత్సరానికి గాను గత సంవత్సరము ఇదే రోజు స్కాలర్షిప్స్ ఇవ్వడం ఇవ్వడం జరిగిందని మరియు 24 -25 సంవత్సరానికి గాను ప్రతి తరగతి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూపాయలు516/-రెండవ ర్యాంకు సాధించిన వారికి 316/- రూపాయలు అందజేశారు ఒకటవ తరగతి 1) %ఖ% కావ్యశ్రీ.. మొదటి ర్యాంకు 2).%జ% వర్షిణి. రెండవ ర్యాంకు ఏ రెండవ తరగతి1).%+%.కీర్తి.. మొదటి ర్యాంకు 2)..%+%.లాస్య. రెండవ ర్యాంకు మూడవ తరగతి1). .%జ%. బిందుశ్రీ... మొదటి ర్యాంకు 2)...%జ%. హరిచరన్. రెండవ ర్యాంక్ నాలుగవ తరగతి 1)..%వీ%. మధుప్రియ. మొదటి ర్యాంకు 2)....%+%. సిద్దు.. రెండవ ర్యాంక్ ఏ ఐదవ తరగతి 1)...%శూ%. నందిని... మొదటి ర్యాంకు 2)..%ణ%.సుస్మితా.. రెండవ ర్యాంక్ ఏ ఆరవ తరగతి1)..%జ%. లక్ష్మిప్రియ.. మొదటి ర్యాంక్2).. %+%.కల... రెండవ ర్యాంకు ఏ ఏడవ తరగతి1)..%శా%.సిద్ధార్థ.. మొదటి ర్యాంక్ 2)..%ణ%. టేవిష్క.. రెండవ ర్యాంకు ఏఎనిమిదవ తరగతి 1)..%ఖ% వినయ్ తేజ. మొదటి ర్యాంకు 2)...%దీ% గణేష్.. రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు నగదు స్కాలర్షిప్స్ అందజేశారు. స్కాలర్షిప్ పొందిన విద్యార్థులచే మొక్కలు నాటించారు విద్యార్థుల చదువు పట్ల గ్రామస్తుల ఆరోగ్యము పట్ల మా నాన్నగారైన డాక్టర్ జీవన మూర్తి ఎంతో శ్రద్ధ తీసుకునేవారని వారి ఆశయ సాధనకు గాను మా యొక్క జ్ఞాన వికాస భారతి కొన్ని పాఠశాలలను ఎంపిక చేసుకుని గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించే దిశగా విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలికి తీసే దిశగా ఇలాంటి కార్యక్రమాలు వన మహోత్సవం సంబంధించిన పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పారిశుధ్యానికి సంబంధించిన వివిధ సేవ కార్యక్రమాలు ద్వారా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తామని అమరేందర్ ధర్మేందర్లు అన్నారు 1997 సంవత్సరం నుండి నిర్విరామంగా కార్యక్రమాలు చేస్తున్నామని గతంలో నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు %చీజూా% క్రింద నాగర్‌కర్నూల్ మరియు వంగూరు మండలాలలో 384 మంది విద్యార్థులను ఆర్‌బిసి స్కూల్‌లలో చేర్పించడం జరిగినదని ప్రధాన కార్యదర్శి సుధారాణి అన్నారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సాంస్కృతిక విభాగం ఉపాధ్యక్ష కార్యదర్శులు కూచుకుల్ల బాలస్వామి మర్యాద వెంకటయ్య స్కాలర్షిప్ దాతలు డాక్టర్ ధర్మేంద్ర అమరేంద్ర్లను ఘనంగా సన్మానించారు పాఠశాల ఉపాధ్యాలులు పురప్రముఖులు..చిన్న రాములు శంకర్ యాదయ్య లక్ష్మినార్సిహ్మా మధుసూదన్ రావు ఇంచార్జి ఎచ్ ఎం మధు పాల్గొన్నారు.

## నూతన న్యాయస్థాన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోండి

### - కలెక్టర్‌ను కోరిన జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఏం అర్ సునీత

### - కోర్టు ప్రాంగణంలో వైద్య చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.జడ్జి యం .అర్‌సునీత





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాలో నూతన న్యాయస్థాన భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం.ఆర్. సునీత జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను కోరారు. బుధవారం ఉదయం జిల్లా న్యాయస్థానం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కార్ పార్కింగ్ షెడ్లు, రెండవ అదనపు కోర్టు హాల్, వైద్య చికిత్సా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్, ఇతర ప్రధాన న్యాయమూర్తులతో కలిసి జిల్లా సెషన్స్ జడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ న్యాయస్థానం ప్రాంగణంలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం చాలా అవసరమని, కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, ఇతర సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అడిగిన వెంటనే వైద్య చికిత్స కేంద్రం, కార్ షెడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు కృత్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానానికి నూతన శాశ్వత భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. బార్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతకు తీసుకొని న్యాయస్థానంలో అవసరమున్న ఒక్కొక్క సమస్యలను పరిష్కరిస్తున్నందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ వారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోడానికి ముందస్తు వైద్య పరీక్షలు ఎంతో అవసరం అవుతాయని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా చేసుకోవచ్చున్నారు. హెచ్.బి 1, లిపిడ్ ప్రొఫైల్ వంటి వైద్య పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. న్యాయస్థానం ఆవరణలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం ఎంతో అవసరమని అదేవిధంగా న్యాయస్థానం ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనలు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇతర ఏ అవసరాలు ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో కార్ పార్కింగ్ షెడ్లు నిర్మించుకునేందుకు అడిగిన వెంటనే రూ. 5 లక్షలు మంజూరు చేయడం, వైద్య చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసి మంచి సీనియర్ వైద్యులు, సిబ్బందిని నియమించినందుకు జిల్లా కలెక్టర్ కు కృత్ఞతలు తెలియజేశారు. కార్ పార్కింగ్ ప్రాంతంలో సి.సి.రోడ్డు వేసుకునేందుకు మరో 5 లక్షలు మంజూరు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సెల్ న్యాయమూర్తి రజనీ,ఇతర ప్రధాన న్యాయమూర్తులు కలార్చన, కవిత, శ్రీలత, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బేళ్లను సందర్శించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి, చాగదోన, ముచ్చోనిపల్లి, తుమ్మలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 80 మంది రైతుల 1000- 1100 ల పొగాకు బేళ్లను గత 2 నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడంతో, రైతుల ద్వారా వెంటనే విషయం తెలుసుకొని మిట్టదొడ్డి ఆశ్రమం దగ్గరకు వెళ్ళి,రైతులు పార్టీ నాయకులతో కలిసి, బాసు హనుమంతు నాయుడు సందర్శించారు. అక్కడే కంపెనీ యజమాని సునీల్ తో చారవాణి ద్వారా మాట్లాడి వెంటనే పొగాకు బేళ్లు కొనుగోలు చేయాలని సూచించారు. వెంటనే కంపెనీ వారు స్పందిస్తూ మీ సూచన మేరకు తప్పకుండా 10-15 రోజుల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పొగాకు పంట ను గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడం ఏమిటిఅని ప్రశ్నించారు.కంపెనీలు, వ్యాపారులు, దళారులు అంతా కలిసి రైతులను నిండా ముంచేస్తున్నారు అని మండిపడ్డారు. 10-15 రోజుల్లో పొగాకు బేళ్లను కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున కంపెనీ ఎదుట నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లందొడ్డి రాజు నాయుడు, మద్దిలేటి, డిఆర్ రాజు ,నల్లగట్టు రాముడు, ఈరన్న, ఉరుకుంద, నరసింహులు, గోవిందు, వినోద్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 21న భక్తిశ్రద్ధలతో 5వ ఉర్సే కాజ్మీ



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రముఖ మత గురువు, హైదరాబాద్ కు చెందిన షహజాదే గౌసే ఆజం హజరత్ అల్లమా పీర్ సయ్యద్ షా కాజీమ్ పాషా ఖాద్రి అల్ మూసావి అల్ జిలానీ రహమతుల్లా అలై 5వ ఉర్సే వేడుకలు హైదరాబాద్ లోని హుసేని ఆలంలో ఈ నెల 21వ తేదీన ఉంటుందని బజ్మే అంజుమనే ఖాద్రీయ కాజ్మీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు. జిల్లా కేంద్రం షాసాబ్ గుట్టలోగల హజరత్ మర్దాన్ అలీషా దర్గా ఆవరణలో బుధవారం ఉర్సు పోస్టర్లను దర్గా పీఠాధిపతి సయ్యద్ రజాక్ షా ఖాద్రీ, కొత్త కోటకు చెందిన మౌలానా అబిద్ హుస్సేన్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా అలే ముస్తాఫా ఖాద్రి అల్ మారూఫ్ అలీ పాషా ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. 21వ తేదిన సాయంత్రం 5 గంటలకు మూసా ఖాద్రి నివాసం నుంచి దర్గా షరీఫ్ వరకు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. సాయంత్రం 7 గంటలకు వైభవంగా గందోత్సవం వేడుకలు ఉంటాయని తెలిపారు. అనంతరం దర్గాలో చాదర్లు, పూలు సమర్పించి ప్రత్యేక ఫాతిహా నిర్వహిస్తారని తెలిపారు. రాత్రి 9గంటలకు జల్సాయే పైజానే కాజ్మీయా ధార్మిక సదస్సు ఉంటుందన్నారు. నాతియా మహేఫిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు వేడుకల్లో తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన శిష్యులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో మర్కజి మిలాద్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్రోజ్ షా ఖాద్రి, వాసిఫ్ షా ఖాద్రి, మీర్ షోయబ్ అలీ, అడ్వకేట్ ఖాజా మైనద్దీన్ ఖాద్రీ,, ఇలియాస్ ముజాహిద్ ఖాద్రీ, నజీర్ అలీ కాజ్మి, మొహసిన్ కాజ్మీ , షేక్ ఖాజా, జీషాన్ ఖాద్రీ పాల్గొన్నారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం
### - డిప్యూటీ డిఎంహెచ్ఓ భీమా నాయక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్ఓ భీమా నాయక్ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో యోగావాక్ పై అవగాహన ర్యాలీని డిప్యూటీ డిఎంహెచ్వో ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో భీమా నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజుకు కొంత సమయం యోగాకు కేటాయించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులవతారన్నారు, మారుతున్న కాలంలో యోగ ఎంతో అవసరమన్నారు, యోగాతోనే మేధాశక్తి, మానసిక ప్రశాంతత పెంపొందుతాయన్నారు, యోగాతో అనేక లాభాలున్నాయని ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిబ్బంది, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి లు , ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి
### - పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో విద్య అధికారికి వినతి



**వెల్దండ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బుధవారం పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల విద్యాధికారి చంద్రుడు కి విద్యారంగ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్. యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వసతులను కల్పించాలని. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల ఫీజులను నియంత్రించాలని. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు. ఆంజనేయులు. సాయి. చరణ్. భరత్ .విశాల్. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

# నిలువు దోపిడీ చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు
- లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం
- కార్పొరేట్ దోపిడికి అండగా విద్యాశాఖ అధికారులు
- విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** చదువుల పేరుతో అమాయక ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలను బిసి పొలిటికల్ జేఏసీ నాయకులతో కలిసి సందర్శించారు.లక్షలు వసూలు చేస్తున్న ఫీజుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోనే పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టై బెల్టులు అమ్ముతున్నారని తెలిసి స్టోర్ రూమును సందర్శించగా... వాస్తవంగానే స్టోర్ రూములో స్కూల్ యూనిఫామ్, టై, బెల్టులు ఉండటాన్ని గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసి, పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువును అక్కున చేర్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంటే, మరో పక్క నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు పేద ప్రజలకు విద్యను దూరం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.నర్సరీ నుంచి పదవ తరగతి వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాలలో విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా పుస్తకాలు, విద్యార్థుల యూనిఫాం, టై, బెల్టులు అమ్ముతున్నారని, సమాచారం విద్యాశాఖ అధికారులకు తెలిపినా




ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు నారాయణ పాఠశాల నుంచి ఎంత ముడుపులు తీసుకున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. నిజాయితీ నిబద్ధత కలిగిన అధికారులకు బిసి పొలిటికల్ జేఏసీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అదేవిధంగా అవినీతి అధికారుల భరతం పట్టేందుకు కూడా ఏమాత్రం వెనకాడబోమని హెచ్చరించారు. తక్షణమే నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని, లేదంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమం





చేపడతామని హెచ్చరించారు. రాచాల ఆగ్రహంతో ఎట్టకేలకు స్కూల్ యూనిఫాం నిలువ ఉంచిన గదిని విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు గుర్రం రాఘవేందర్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బి.సి.లకు 42% రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి
### - బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్

**కొత్తకోట మేజర్ న్యూస్:** వెనుకబడిన కులాల సమాఖ్య (బీసీఎఫ్) కొత్తకోట మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ బి.సి.లకు 42% రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని . అప్పటివరకు ఎన్నికలు ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేసి పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి ఆర్డినెన్సు ద్వారా బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో చట్టబద్ధమైన రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు చేసిన తర్వాతనే పార్లమెంటు ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బి.సి. మంత్రిత్వ శాఖలను ఏర్పాటు చేయాలి. బి.సి.లకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలి. మహిళలకు జనాభా దామాషా ప్రకారం 50% రిజర్వేషన్లు అమలు చేస్తూ కులాల వారీగా వర్గీకరణ చేస్తూ మహిళా బిల్లును సవరించి అమలు చేయాలి. ఈ డిమాండ్లను సాధించేందుకు బి.సి.ఎఫ్. కార్యకర్తలు, నాయకులు అవిశ్రాంతంగా పోరాటాలు చేస్తూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తీసుకురావాలని చెన్నరాములు ముదిరాజ్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డు కండక్టర్ అనకాల రామకృష్ణుడు , రిటైర్డు ఇరిగేషన్ ఆఫీసర్ సాంబారి మాదన్నలకు కండువా కప్పి బి.సి.ఎఫ్. లోకి ఆహ్వానించారు . రామకృష్ణుడు ముదిరాజ్ ను బీసీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా



మరియు బీసీఎఫ్ కార్మిక విభాగం మహాజన కార్మిక సంఘాల సమాఖ్య ( ఎంఫ్ టీ యు ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, సాంబారీ మాదన్నాను బీసిఎఫ్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా నియామక పత్రాలు బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు ముదిరాజ్ అందజేశారు. ఈ కార్ర్యమంలో బీసీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లాడి భగవంతు గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపిటిసి, కే.వెంకటేశ్వర్లు , ఏర్పుల తిరుపతి యాదవ్, బీసీఎఫ్ నూతన జిల్లా అధ్యక్షులు పెల్లి విల్లా తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సురేందర్ బాబు, గుంద్రాతి కృష్ణయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి పుట్టపాకుల బాలస్వామి, జిల్లా అధికార ప్రతినిధి అక్కల నాగరాజ్ గౌడ్ జిల్లా మైనారిటీ విభాగం రింఫ్ ఆర్ ఎమ్ ఎఫ్ అధ్యక్షులు ఖదీర్ పాషా , మండల అధ్యక్షులు కె. గంగాధర్ ముదిరాజ్, మండల కార్యదర్శి అక్కల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి : ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి

**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి హెచ్చరించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని 167 జాతీయ ప్రధాన రహదారి ఎస్బిఐ బ్యాంక్ దగ్గర పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులు పెండింగ్లో ఉన్న ఈ- ఛాలన్స్ కట్టాలని తెలిపారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించని వారిపై 18 కేసులు నమోదు చేసి 7545/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డుభద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. ముఖ్యంగా వాహనదారులు ప్రయాణించేటప్పుడు మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ లో, రాష్ డ్రైవింగ్లో వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్లో వాహనాలు నడప రాదని, సెల్ ఫోన్ డ్రైవిండ్ చేయరాదు అని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని వాహనాలు



నడిపే ప్రతి ఒక్కరు ఆర్సీ లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని వాహనాలకు నెంబర్ ప్లేట్లు కంపల్సరీ ఉండాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. దొంగతనాల నివారణకు చర్యలు పట్టణ కేంద్రంలో బస్టాండ్, బ్యాంకుల వద్ద, ఎటిఎం ల దగ్గర, ప్రధాన చౌరస్తాలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దొంగతనాల నివారణకు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. మక్తల్ లో ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా తిరుగుతున్న, కనిపించిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటమని ఎస్ఐ తెలిపారు.

## పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ ఉపాధ్యాయుడు నవీన్ కుమార్ గౌడ్





**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలంలోని గాజులయ్య తాండ ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు నవీన్ కుమార్ గౌడ్ తన కొడుకు విజయ్ సామ్రాట్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మరికల్ మండలం గాజులయ్య తాండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్యకు, కన్మనూరు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులకు నూతన వాటర్ ఫిల్టర్ లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మా అబ్బాయి విజయ్ సామ్రాట్ పుట్టినరోజు సందర్భంగా మా పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం వాటర్ ఫిల్టర్ ను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు శుద్ధి చేసి వాటర్ ను అందించే విధంగా వాటర్ ఫిల్టర్ ను తన కొడుకు పుట్టినరోజు సందర్భంగా వాటర్ ఫిల్టర్ లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల బాలబాలికలకు నాలుగో తరగతిలో క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు మండల స్థాయి క్రీడా ఎంపికలను నారాయణపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలను నిర్వహించారు. మంలంలోని వివిధ గ్రామాల బాలబాలికలు 30 మంది పాల్గొన్నారు. ఈ మండల స్థాయి క్రీడా ఎంపికలను మండల విద్యాశాఖ అధికారి అనిల్ గౌడ్, జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి బాల బాలికలు పరిచయం చేసుకొని ప్రారంభించి, వారు మాట్లాడుతూ... జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించి క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలని వారు తెలిపారు. బి. గోపాలం మాట్లాడుతూ ఈ మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు మండలంలోని వివిధ గ్రామాల నుండి 30 మంది బాలబాలికలు పాల్గొని, తొమ్మిది క్రీడాంశాలలో బాల బాలికలు మంచి క్రీడా పుణ్యతను ప్రదర్శించారని, ఈనెల 26న జిల్లాలో జరుగు జిల్లా స్థాయి క్రీడలకు పంపుతామని బి గోపాలం తెలిపారు. ఈ మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో పీడీలు విష్ణువర్ధన్, రాజేశ్వరి ,పరజ్యోతి, రూప, ఈశ్వర్, పిఈటిలు అబ్రేష్, రమేష్, దామోదర్,, రాఘవేందర్, దీప, లక్ష్మీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మఇండ్లకు భూమి పూజలు చేసిన నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కాటవరం, మండల కేంద్రంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ సాకరం చేస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, డీసీసీ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి లు అన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సరస్వతి పాల్గొన్నారు.



**రేవల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ను రాష్టంలో మొదటి విడత మంజూరు చేయడం జరిగింది. అందులో నాగపూర్ గ్రామానికి 17 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరయ్యాయి. లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించగా వాటి భూమి పూజలను బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు, గ్రామ నాయకుడు కేశవులు టెంకాయ కొట్టి ప్రారంభిచారు. ఈ కార్యక్రమం లొ గ్రామ కార్యదర్శి ఉమా, కాంగ్రెస్ నాయకులు సుల్తాన్ అలీ, తిరుపతి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, రాములు, ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలకు వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలో మూడు ఎకరాల వరకు భూమి కలిగిన 1,16,676 మంది రైతులకు పెట్టుబడి నిధులవర్షం %- ?%101.81 కోట్లు ఖాతాల్లోకి విడుదల వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన జోగులాంబ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటన లో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తము 198 రెవెన్యూ గ్రామాలను కలుపుకొని మొత్తం రైతులు 1,83,830 రైతులు ఉన్నారని తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా బుధవారం సాయంత్రం వరకు జిల్లాలోని 13 మండలాల కు చెందిన రైతులకు మూడు ఎకరాల వరకు ఒక లక్ష 16 వేల 676 మంది రైతులకు గాను 101 కోట్ల 81 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి,వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం కరపత్రం విడుదల

**- 21 నాటి యోగాలో అందరూ పాల్గొనాలి**
**- డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జూన్ 21 నాటి అంతర్జాతీయ యోగ దినోత్సవం కరపత్రాలను స్థానిక సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్‌లో బుధవారం ఉదయం కరపత్రమును విడుదల చేశారు. ఈ సందర్భంగా సేవా భారతి ప్రతినిధి డాక్టర్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యోగాను మన నిత్య జీవితంలో అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణం కాపాడుతూ శాంతిని నెలకొల్పొచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈ నెల 21న స్థానిక అభినందన గార్డెన్ హైదరాబాద్ రోడ్‌లో ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ యోగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి, విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, డిఎంఎచ్ ఓ జయచంద్రమోహన్ పాల్గొంటారనీ తెలిపారు. పట్టణ ప్రజలు సామూహిక యోగ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం పతంజలి యోగ సమితి భారత్ స్వాభి మాన్ ట్రస్టేవా భారతి, ఆయుష్ వైద్యవిభాగం, విశ్వ మానవత సేవా సంస్థసహకారంతో నిర్వహిస్తున్నామనీ తెలియజేశారు కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు రాజేంద్రల హెూటి, శివకుమార్, యశ్వంత్, సుదర్శన్, వెంకటేష్, డాక్టర్ క్యాతన్ రఘు, భాస్కర్ రెడ్డి మరియు యోగా ఇన్స్పెక్టర్లు నరసింహులు,బాలకృష్ణ,రజిత వైద్య విభాగం నుంచి డాక్టర్ పద్మకల, డాక్టర్ గీత, డాక్టర్ జ్యోతి, మహిళా పతంజలి సభ్యులు రాణి లహెూటి, శిరీష, ఉమాదేవి మొదలైన వారు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పోమాల మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలను అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం మండల పరిధిలోని పోమాల గ్రామంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ రెడ్డినీ, పంచాయతీ కార్యదర్శిగా క్రమబద్ధీక రించేందుకు సంబంధించిన గ్రామపంచాయతీ రికార్డులను, నర్సరీని, శానిటేషన్ పనులను పంచాయతీ కార్యదర్శి పనితీరును డిఎల్పీఓ నజీర్ అహ్మద్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ భద్రూ నాయక్‌లతో కలిసి పరిశీలించారు. తదనంతరం పోమాల్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రం ను,మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను, ఉన్నత పాఠశాలను, భవిత కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించబడుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని, ఉపాధ్యాయులు కూడా బాధ్యతాయుతంగా విద్యార్థులకు మానసిక పరిపక్వత (మూర్తిమత్వం) ఆధారంగా విద్యను బోధించాలని, విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్యా,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్,పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రెడ్డి,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**కృష్ణ మేజర్‌న్యూస్:** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఏఎన్ఎం రామేశ్వరి విద్యార్థులకు సూచించారు. బుధవారం మం డలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో రోగాలు ప్రభలే సమయం కాబట్టి ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంచకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్ని తెలిపారు. నిలువ ఉన్న నీళ్లలో దోమలు ఆవాసాలు ఏర్పరుచుకొని వాటి సంతతిని పెంపొందించడంతో పాటు అవి కుట్టడం వలన డెంగీ, మలేరియా, టైఫాయిడ్, వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి విద్యార్థులు దోమలు కూట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు సలహాలు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత లేక పోవడం, చేతులు సరిగా కడుక్కొకపోవడం, కలుషిత నీరు, ఆహారం వల్ల వ్యాధులు సంక్రమిస్తాయని వివరించారు. ప్రతిరోజు విద్యార్థులు శుభ్రంగా స్నానమాచరించి ఉతికిన బట్టలు ధరించి రోజుకు రెండుసార్లు, ఉదయం మరియు రాత్రి పళ్ళు తోముకోవాలన్నారు. ముఖ్యంగా మలమూత్ర విసర్జన తరువాత భోజనానికి ముందు కూడా చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుకోవాలన్ని, చేతులు కడుక్కునే విధానాన్ని విద్యార్థులకు చూపించి వారు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రతి రోజూ పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారంతో పాటు కాల్చి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్క విద్యార్థి తగిన జాగ్రత్తచర్యలు పాటించి ఆరోగ్యాని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అశోక్, అనిత, మాధవి, ఆశ కార్యకర్తలు అనురాధ నర్సమ్మ, శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
19 జూన్ 2025

## నేడు కొత్తకోటలో బీసీల రిజర్వేషన్ ల పై ఒకరోజు నిరాహార దీక్ష



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ మైనార్టీ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టినట్లు జేఏసీ నాయకులు గౌనీ కాడి రాములు యాదవ్ తెలిపారు. కొత్తకోట పట్టణం నడిబొడ్డున గాంధీ విగ్రహం దగ్గర చేపట్టే ఈ దీక్ష కార్యక్రమానికి బిజెపి జాతీయ కోశాధికారి శాంతి కుమార్ మరియు బిసి పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బీసీ సమా జ్ రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యారావు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ తో పాటు అన్ని రాజకీయ పార్టీల్లోని బీసీ లు మైనార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## జిల్లెల్లలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లెల్ల గ్రామంలో 17 మంది నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హులకు ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు, ప్రభుత్వము ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కేదార్నాథ్, గ్రామ కార్యదర్శి తిరుపతయ్య గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, నాప మల్లయ్య, ఎముక రవి, గుమ్మకొండ మహేందర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, డీలర్ గుమ్మకొండ రాములు, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాయకులు డొక్కా జంగయ్య, డొక్కా బాల్ రాజ్, గుమ్మకొండ సాయన్న, పెరుమాల్ల శ్రీశైలం, కుమ్మరి శ్రీరాములు, డొక్కా రమేష్, గుమ్మకొండ ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## అస్తవ్యస్తంగా కేజీబీవీకి వెళ్లే మార్గం

### - కస్తూర్బా గాంధీ వెళ్లే మార్గాన్నికి రోడ్డు వెయ్యాలి
### - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీ. రాఘవేంద్ర



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయానికి వెళ్లే మార్గం అస్తవ్యస్తంగా ఉందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి. రాఘవేందర్ ఆందోళన చెందారు. బుధవారం పట్టణంలోని జిఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలకు వెళ్లాలన్న రోడ్డు సౌకర్యం లేక విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం ఏర్పాటు చేసినప్పటి నుంచి అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆ పాఠశాలకు వెళ్లే మార్గానికి తప్పకుండా రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ బుట్ట దాఖలు అయ్యావని రాఘవేందర్ ఆరోపించారు. కేజీబీవీలో పనిచేస్తున్న టీచర్లు నైట్ డ్యూటీ చేయాలన్న భయాందోళనలకు గురవుతున్నారని ఆయన ఆందోళన చెందారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తక్షణమే విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పందించి కేజీబీవీకి వెళ్లే మార్గాన్నికి రోడ్డు సౌకర్యం కల్పించి నిర్మాణ పనులను చేపట్టేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చంటి, నాయకులు సాగర్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహం క్షయ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేసి ప్రత్యేక యాప్ లో వివరాలు నమోదు చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని మధుమేహం, క్షయ వ్యాధి గ్రస్తులను వైద్య పరీక్షలు పూర్తి చేసి వివరాలు ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో ఎన్.సి.డి., క్షయ వ్యాధి, గర్భిణుల ఏ.ఎన్.సి పై సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లాలో మొదటివిడత 5 ప్రాథమిక కేంద్రాల పరిధిలో నిర్వహించిన మధుమేహం హెచ్.బి. 1 వైద్య పరీక్షలు ఎంతమందికి నిర్వహించారు? వ్యక్తి వివరాలు, నివేదికలు ఆన్లైన్ యాప్‌లో నమోదు ప్రక్రియ ఎంతవరకు వచ్చింది అని వివరాలు అడిగితెలుసుకున్నారు. జిల్లాలో మధుమేహం వ్యాధి లక్షణాలు గుర్తించిన 19,300 మంది అందరికీ హెచ్.బి 1 వైద్య పరీక్షలు నిర్వహించి వారి వివరాలు ఫోన్ నెంబర్ తో సహా ప్రత్యేక యాప్ లో పొందుపర్చాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని 594 మంది క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు సైతం యాప్ లో నమోదు చేయాలన్నారు. చాలా మంది గర్భిణులు ఏ ఎన్ .సి. చెకప్ కు ఎప్పుడు వెళ్లాలి, వైద్య పరీక్షలకు ఎప్పుడు వెళ్లాలి అనే విషయాలు తెలియడం లేదని అదేవిధంగా చిన్న పిల్లలకు ఏ టీకా ఎప్పుడు ఎక్కడ తీసుకోవాలో తల్లులకు తెలియడం లేదన్నారు. అందువల్ల గర్భిణీలు ఎప్పుడు ఎ . ఎన్.సి కి చెకప్ కు వెళ్లాలి, 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఏ టీకా ఎప్పుడూ వేయించాలి అనే వివరాలు పిల్లల తల్లులకు ప్రతినెల వారి మొబైల్ కు సంక్షిప్త సమాచారం వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రోగ్రాం అధికారిని ఆదేశించారు. వారి పూర్తి వివరాలు ఎక్సెల్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాయని, ఆర్.బి.ఎస్. కె ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, వంట చేసే వారికి ఇతర పారిశుద్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : పురపాలక కమిషనర్ శశిధర్

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ శశిధర్ కోరారు. బుధవారం అమరచింతలోని 9వ వార్డులో పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్పీలతో కలిసి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శశిధర్ కాలనీవాసులకు అవగాహన కల్పిస్తూ తడి, పొడి చెత్తలను వేరు చేసి పురపాలక ఏర్పాటు చేసిన చెత్త బండిలో వెయ్యాలని సూచించారు. ఆ ప్రాంతంలోని పరిసర ప్రాంతాలలో సిబ్బంది సుబ్రపరిచి బ్లీచింగ్ పౌడర్%అబ% చెల్లి మాలతిన ద్రావణాన్ని పిచికారి చేశారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని శశిధర్ సూచించారు. పట్టణంలోని 9వ వార్డులో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని కమిషనర్ శశిధర్ సందర్శించి పరిశీలించారు. గర్భిణీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్ కు ఆదేశించారు.



ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాలలోని అంగన్వాడీ సెంటర్లలో ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు మునిస్వామి, గోపాల్, లక్ష్మయ్య, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్వ మండలానికి మంత్రి రాక....

### ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లు పంపిణీ .....
### కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్...

**నర్వ మేజర్ న్యూస్:** నేడు నర్వ మండల కేంద్రానికి మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి విచ్చేయుచున్న సందర్భంగా, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేసిన లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ కాపీలను మరియు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఉదయం 9 గంటలకు నర్వ బయటి అంజనేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమం అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి, మరియు చాకలి ఐలమ్మ విగ్రహానికి, పూలమాలలతో ఆవిష్కరించిన అనంతరం ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీతో బయలుదేరడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ తెలిపారు. ర్యాలీ అనంతరం ఎంపీడీవో కార్యాలయం దగ్గర 9:30 నిమిషాలకు ఇంద్రమ్మ ఇళ్ల ప్రెసిడెంట్ కాపీలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని



మంత్రి నర్వ మండలానికి నూతనంగా విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, నర్వ మరియు మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ, కిసాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధికారులు అందరూ పాల్గొని మంత్రిగారికి ఘన స్వాగతం పలకాలని, ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య మీడియా ద్వారా కోరారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు గ్రామస్తులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం రాజ్ కుమార్ రెడ్డిని శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారుల సస్పెండ్

### - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** పోలీస్ ఉన్నతాధికారుల సూచనలు పాటించకుండా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన కేసులోని వ్యక్తులను పోలీస్ అధికారులు మహబూబ్ నగర్ జైలు నుండి అలంపూర్ కోర్టుకు తీసుకువచ్చే క్రమంలో పోలీసు ఉన్నతాధికారుల సూచనలు పాటించకుండా విధుల పట్ల అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను ఈ ఘటనలో ఒక ఆర్ఎస్సై, ఇద్దరు ఏఆర్ఎస్సై లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.

## రెవెన్యూ సదస్సులో అధికారులు

### - ప్రభుత్వ కార్యాలయం ముందు ప్రజల పడిగాపులు



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పాఠశాలలు పునః ప్రారంభం అయ్యాయి పల్లెటూరు ల నుంచి నిత్యం వందల మంది విద్యార్థులు క్యాస్ట్,ఇన్ కం, లోకల్ సర్టిఫికెట్ ల కోసం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఉదయం సాయంత్రం వరకు పడిగాపులు పడుతున్నారు. అధికారులు మాత్రం ఉదయం పది గంటలకు రెవెన్యూ సదస్సుల కు వివిధ గ్రామాల్లోకి వెళ్లి సాయంత్రం 4గంటలకు సదస్సులు ముగిసిన వారిలో చాలా మంది కార్యాలయానికి రాకుండానే ఇంటి దారి పడుతున్నారు. పొద్దటి నుంచి రాత్రి వరకు విద్యార్థులు, రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు కార్యాలయం వద్ద వేచి చూస్తున్నారు. కేవలం ఒకరిద్దరు తప్ప మిగతా అధికారులంతా వెళ్లి పోవడంతో రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. స్థానిక తహసిల్దార్ విద్యార్థుల కోసమైనా ఒక అధికారిని కేటాయిస్తే సమస్య కొంత వరకు తగ్గుతుందని కోరుతున్న అధికారులు మాత్రం జిల్లా కలెక్టర్ ఆదేశాలు వస్తె తప్ప వేరొకరికి సర్టిఫికెట్ల మీద సంతకాలు పెట్టే ఇంచార్జీ బాధ్యతలు ఇవ్వమని చెప్తున్నారు. వీరి పట్టుదల ముఖ్య మా లేక విద్యార్థుల భవిష్యత్ ముఖ్య మా అని కొందరు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన తహసిల్దార్ విద్యార్థుల సమస్యను వారి భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఒక అధికారిని అందుబాటులో ఉంచితే బాగుంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 9,10,13,14,15,20, 21, 22వ వార్డులలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, మాజీ కౌన్సిలర్లు కార్యంగ సైదులు గౌడ్, యడ్మ భోజిరెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, శేఖర్ గౌడ్, రాకేష్, ఆనంద్, సాయి, సుల్తాన్ మహిళలు తదితరులు ఉన్నారు.

### ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు

## ప్రభుత్వ పాఠశాలలో చేరడం అంటే ఉపాధ్యాయుల గొప్ప విజయం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోడానికి చేరటం అనేది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యుల గొప్ప విజయ మని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు. బుధవారం వనపర్తి పట్టణములోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వల్లభ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కలెక్టర్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన వివరాలు, కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వివరాలను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. గోపాల్‌పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భాస్కర్ నాయక్ తన కుమారుణ్ణి ప్రైవేట్ పాఠశాల నుండి తీసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశం కల్పించారని అదేవిధంగా ఇతర ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రవేశం తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ తాము చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం ఉంచి తన అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించిన గోపాల్‌పేట ఉపాధ్యాయుడు భాస్కర్ నాయక్ ను అభినందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు మారే విధంగా నమ్మకాన్ని పెంచుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల కు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేయాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో జరుగుచున్న మౌలిక వసతుల మరమ్మతు పనులు, లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ తో కలిసి పరిశీలించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, సి.యం.ఒ యుగంధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏనుగొండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు ఎ. అజిత పదవీ విరమణ మహోత్సవం మహబూబ్ నగర్ పట్టణంలోని జేజేఆర్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అజిత రెడ్డి కి పదవీవిరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 37 సంవత్సరాలపాటు అజిత ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి, ఆ వృత్తికే వన్నె తెచ్చారని ఆయన అన్నారు. బాల బాలికలను భావి పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత సమాజంలో టీచర్ల పైన మాత్రమే ఉంటుందన్నారు. అందుకే ఉపాధ్యాయ వృత్తి మనసా, వాచా, కర్మణా చాలా పవిత్రమైనది అని ఆయన అన్నారు. కాంపిటీటివ్ ఎగ్జామ్ లో రాణించాలంటే సోషల్ స్టడీస్ సబ్జెక్ట్ పాత్ర చాలా కీలకమని అలాంటి సబ్జెక్ట్ ను వారు ఎంచుకుని ఎంతోమంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే అవకాశం వారికి లభించడం అదృష్టం అని అన్నారు. అజిత శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, సిఎంఓ బాలు యాదవ్, ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి, రఘురామిరెడ్డి, వామన్ కుమార్, శ్రీనివాసులు, ఎం. కిరణ్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి నూతన మండల కమిటీ ఎన్నిక : మండల అధ్యక్షులు అజిత్ సింహారెడ్డి

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల భారతీయ జనతా పార్టీ నర్వ మండల అధ్యక్షుడు అజిత్ సింహ రెడ్డి అధ్యక్షతన నూతన మండల కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన విజయ్ రామ్, చెన్నకేశవ, కోశాదికారి గా నాగన్న గారి యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు కుమార్లింగం పల్లి వెంకటరెడ్డి, గుండారెడ్డి, మిగతా 41 మందితో కూడిన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు అజిత్ సింహ రెడ్డి ముఖ్య అతిథిలు గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ లలిత వెంకట్ రెడ్డి నర్వ మండల కమిటీ ఇన్చార్జి బలరాం రెడ్డి, మక్తల్ నియోజక వర్గ ఇన్చార్జి కర్ని స్వామి మగనూరు మాజీ మండల అధ్యక్షులు జయనంద్ రెడ్డిగారు మాజీ సర్పంచ్ %ణతీ% . వెంకటేశ్వర్ రావు, బీజేపీ జిల్లా నాయకులు కుర్వ సత్యం, లక్ష్మారెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపి పాఠశాల ప్రవేశం చేయాలి

### - డిఈఓ గోవిందరాజులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడల్లో ప్రతిభ చూపి విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందాలని నారాయణపేట డి ఈ ఓ గోవిందరాజులు అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలలలో 2025 26 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతిలో ప్రవేశానికి అర్హులైన నారాయణ పేట మండల విద్యార్థిని విద్యార్థులను బుధవారం నారాయణపేట మినీ స్టేడియంలో నారాయణపేట జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక్కసారి క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందితే ఆవిద్యార్తికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు.అందుకు గాను విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ, డిస్ట్రిక్ట్ ఎండిఎం ఇంఛార్జి యాదయ్య శెట్టి, ఖేలో ఇండియా అథ్లెటిక్ కోచ్ హారిక, క్రికెట్ కోచ్ అజయ్ కుమార్, నరసింహులు, ఫిజికల్ డైరెక్టర్ రమణ, అక్తర్ పాషా, క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350